


## డాక్టర్ రాయదు ముప్ఫయి ఆరో ఏట ప్రొఫెసరయ్యాడు. చరిత్ర శాఖలో చరిత్రను సృష్టించాడు. రాయడి కున్న స్థానిక శక్తికి ఇది ఒక దృష్టాంతం. రాయడి కుటుంబానికున్న వర్తమాన చరిత్ర కూడా అల్లాటప్పాది కాదు.

రైల్వేకోడూరుకు దగ్గర అడవి పల్లెలో రాయడి సమష్టి కుటుంబానికి వందెకరాల తోటలున్నాయి. మామిడి, చీనీ, నననిమ్మ, అరటి, సపోటా తోటలూ, నర్సరీలూ, రాయడి పెద్దన్న రాజంపేటలో లక్షలుగడించిన డాక్టరు. చిన్నన్న ఇప్పుడొక బుల్లి పరిశ్రమ యజమాని. తమ్ముడు మండలాధీశుడు. పెద్ద వదిన వైపు వాళ్ళలో ఒకాయన మంత్రి. చిన్నన్న అక్కభర్త ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసరు. తమ్ముడి మామగారికి మద్రాసులో మంచి పలుకుబడి వుంది. వేరుసెనగ వ్యాపారం ఆయనది. ఇక రాయడు స్వయానా ఒక ఐదెకరాల కొబ్బరి తోటకు భర్త. రాయడి మామగారికి రాజకీయాలు పడవు. అవసరమైతే లక్ష వరకు పలికే ఒకరిద్దరు రాజకీయ శాస్త్రిలను కొనగలడు. తన విశ్వవిద్యాలయమున్న పట్టణంలో రాయడికి పదెకరాల ఇండ్ల స్థలాలున్నాయి. ముందు చూపు ఊరికే పోదంటారు. రాయడికి ఆర్థిక బలం ఎక్కువా, సామాజిక బలం ఎక్కువా అని ఏ యక్షుడో ప్రశ్న వేస్తే, ధర్మరాజు కూడా దిక్కులు చూడవలసిందే. బంగారానికి తావి అబ్బినట్టు అని మన కవి పండితులు అంటూ వుంటారు. ఆ పోలిక సరిపోతే సరిపోవచ్చు. బంగారమంటూ అసలు వుంటేనే తావి పోలిక అవసరమయ్యేది.

అందుకే కావచ్చు ప్రొఫెసరైనప్పుడు రాయడిలో యూనివర్సిటీ పరిపాలకులు కాబోయే గొప్ప మేధావినీ, పరిపాలకున్నీ దర్శించారు. అధ్యాపక వర్గం ఎదిగిపోతున్న విద్యావేత్తను విబిడాశ్చర్యంతో చూశారు. యూనివర్సిటీల మేధావులనబడేవాళ్ళు కొందరు రాయణ్ణి విశ్వవిద్యాలయ ధ్రువతార అని కీర్తించారు. కీర్తించే మేధావులంటూ లేకపోతే 'ధ్రువతారల్ని' మనం గుర్తించలేం.


'ధ్రువతార' రాయడికి ఇటీవల స్థానిక చరిత్ర మీద పిచ్చి అభిమానం ఏర్పడింది. దీనికి బలమైన ప్రేరణ లేకపోలేదు. ఉన్నత వ్యక్తులకుకలిగే సహజ ప్రేరణలే చరిత్ర అని మొదటి నుంచీ రాయడికి నమ్మకం.

స్వగ్రామంలోని పాత ఇంటిని పునాదులతో సహా పెళ్ళగించి ఒక అధునాతన భవనం కట్టించాలని రాయడితో సహా అన్నదమ్ములందరూ కూడబలుక్కున్నారు. తమ్ముడిపైన ఆ భారం వేశారు. ఆ పాతింటిని పెళ్ళగిస్తున్నపుడు ఒక నేలమాళిగె బయటపడింది. అందులో పది ఖడ్గాలూ, చేవదేలిన ఎర్రచందనంతో చేసిన నాలుగైదు పెద్ద గదలూ, ఒక చిన్న పెట్టెలో వుంచిన ఒక తాటాకుల కావ్యం బయటపడ్డాయి. ఊళ్ళో పుకారు బంగారం దొరికిందని. పోలీసుల విచారణలో ఖడ్గాలు మాత్రమే తేలాయి. తాలింఖానా గదలూ గట్రా, తాటాకులూ వాళ్ళు పట్టించుకోలేదు. ఫోను వస్తూనే రాయడు స్వగ్రామం చేరుకున్నాడు. పోలీసులతో మాట్లాడాడు. తమ డిపార్ట్‌మెంటులో ఆ ఖడ్గాలూ, గదలతో ఒక మ్యూజియంను ప్రారంభిస్తానని పురాతత్త్వ శాఖ అధికారులకు చెప్పాడు. అవి మరీ ప్రాచీనమైనవి కావేమో అనే అనుమానంతో వాళ్ళు ఒప్పుకున్నారు. ఆ ఖడ్గాలూ, గదలూ, కావ్యమూ రాయడి ఇంటికి చేరాయి. వీటిలో రాయడి కుటుంబ కీర్తి చుట్టుపక్క పల్లెల్లో పగలే వెన్నెల అయింది; తిరుపతి మోకాళ్ళ పర్వతం మెట్ల పక్కన దీపాల్లా ప్రతిష్ట కొన్ని కిలోమీటర్లు కన్పించింది. రాయడి కుటుంబీకులు మట్లిరాజులకో, కృష్ణదేవరాయలకో, కాకతీయులకో వారసులై వుంటారని స్థానిక పండితులు ప్రచారం చేశారు. మరింత ఆలోచనాపరులు చోళుల వారసులై వుంటారని అన్నారు. ఇట్లా ప్రచారం చేసిన పెద్దలంతా రాయడి కుటుంబంతో ఏదో ఒక పని వున్నవాళ్ళే కావచ్చు. అయితేనేం?

పాతింట్లో దొరికినవి ఒక రకమైన ప్రభావాన్నీ, ప్రచారాలన్నీ మరొక రకమైన ఫలితాన్నీ చూపాయి. మొదటిరకం రాయడిలో వంశ చరిత్ర పట్ల కుతూహలాన్ని రేకెత్తించింది. రెండోరకం వంశ దురభిమానాన్ని రెచ్చగొట్టింది. దొరికిన ఖడ్గాలు చిన్నవీ చితకవీ కావు. పనితనమున్న పూజల పిడి, విలబడి ఏడడుగుల్లో, ఒక అంగ వేస్తే పదడుగుల్లో వున్న ఏ అమాయకున్నయినా ఒక్క వేటుతో నరకగలిగిన పొడవూ, వెడల్పూ, మందమూ, బరువూ, వాదరా వున్న ఖడ్గాలు అవి. గదలందామా సగటు మానవుడెత్తలేనివి.. లభ్యమైన కావ్యం చీకటికోట రామకళ్యాణం కొరుకుపడని పాండిత్యమున్నది. రాయడు ముందు కావ్యంతో పని ఆరంభించాడు. తెలుగు శాఖలోని ఒక ప్రాచీన కావ్య పరిశోధక మిత్రుడుచూసి 'అది మరొక రామకథ. శిథిలం ఎక్కువ. చీకటి కోట ప్రభువుకు అంకితమిచ్చిన కావ్యం' అన్నాడు. కృతిభర్త వంశావళినీ, పరాక్రమాదుల వివరాలను ఆ పరిశోధకున్ని రాయడు అడిగ్గా, తాత్పర్యం దొరికిన మేరకు రాయించి ఇచ్చాడు ఆ పరిశోధకుడు. తాత్పర్యం చూసి రాయడు దాదాపు మూర్ఛపోయాడు. కావ్యంలోని చీకటి కోటకు తమ ఇంటి పేరుతో సంబంధం వుండవచ్చు అని రాయడి శిరోతరంగం. ఇక్కడే రాయడి జిజ్ఞాస మొదలైంది.

28-6-91

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్




ఇక్కడే భావి పరిశోధనకు బీజాలు పడ్డాయి.

జిజ్ఞాస, బీజాల మధ్య కొట్టు మిట్టాడుతున్న రోజుల్లోనే అమెరికాలో స్థిరపడిన ఒక తెలుగు పరిశోధక మిత్రుడు రాయడింటికి వచ్చాడు. రాయడు ఖడ్గాలు చూపాడు. కావ్యం చేతి కివ్వకుండా విషయం చెప్పాడు. అమెరికా తెలుగు మిత్రుడు "ఎలెక్స్ హేలీ రాసిన రూట్స్ చదివారా?" అని ఒక ప్రశ్న వేశాడు. రాయడు "చదవలేద"న్నాడు. "ఇలాంటి సందర్భాల్లో పురాతత్త్వ లిఖిత సాహిత్య ఆధారాలతోపాటు మౌఖిక చరిత్రను సేకరించాలి" అని ఆయన బోధ చేశాడు. "రూట్స్ పద్ధతిలో మీ వంశ చరిత్రను రాయవచ్చు" అని మరీ మరీ ప్రోత్సహించి తిరిగి అమెరికా వెళ్ళిపోయాడు. సరిగ్గా ఆ రోజు నుంచే రాయడి వంశ చరిత్రాన్వేషణ విజృంభించింది.

రూట్స్‌ను ముందేసుకున్నాడు. పేజీలు సులభంగా కదల్లేదు. రాయడి రిసర్చి ప్రాజెక్టులో పని చేసే గఫూర్ ఒకరోజు 'ఏడుతరాలు చదువుతూ వుంటే చూశాడు. అది రూట్స్‌కు తెలుగు సంక్షిప్తీకరణ అని తెలివిగా తెలుసుకొన్నాక, తీసుకొని దాన్ని చదివాడు, పూర్తిగా, హాయిగా, చదివాక రాయడికి అర్థమైంది:

'ఏడు తరాలు చరిత్ర గట్టిగా మాట్లాడితే రెండు వందల ఏండ్లది. తమ వంశ చరిత్రకు ఇంకా పూర్వచరిత్రే వుంటుంది. అమెరికా తెలుగు మిత్రుడన్నట్టు మౌఖిక చరిత్ర సేకరించాలి. కుంటాకింటే పుట్టిన జఫూరును గాంబియా ప్రభుత్వం జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించిందట! తమ స్వస్థలమనుకుంటున్న చీకటి కోటను. అదే చీకటి దుర్గాన్ని – జాతీయ స్మారక చిహ్నం చేయాలి. అదేమంత కష్టం కాదు.. కష్టమల్లా ఆంధ్ర దేశంలో అది ఎక్కడుందో కనిపెట్టడమే. కనిపెట్టి ఆచుట్టుపట్ల చరిత్రను రికార్డు చేయించాలి. ఈ ఏడాది కురుక్షేత్రలో జరిగే భారత స్థానిక చరిత్ర కాంగ్రెసులో పేపరు రాయించి, అన్ని రకాలా ఆదరగొట్టి ప్రెశిడెంట్‌షిప్‌కు పోటీ చేయాలి. ఆధారాలు చూసుకొని ఎం.ఫిల్., పిహెచ్.డీ.లు చేయించాలి. రూట్స్‌ను తలదన్నే పుస్తకం రాయాలి'.

రాయడి మనసులో ఓ పథకం సిద్ధమైంది. తన రిసర్చి అసిస్టెంట్లు రావునూ, గఫూర్‌నూ ఇంటికి పిలిపించుకున్నాడు. చీకటికోట రామకల్యాణం తాటాకుల ప్రతిని రావు కిచ్చాడు. కావ్య కృతిపతి ఎవరో, ఎప్పటివాడో వంశవృక్షంతో సహా రాసుకొని రమ్మన్నాడు. చీకటి కోట ఎక్కడుందో, దానికి చీకటి దుర్గం అనే మరొక పేరు వుందో లేదో అన్వేషించమని గఫూర్‌కు అప్పచెప్పాడు. కావ్యకృతి పతి ప్రశంస తాటాకుల్లోని చిల్లుల్లో పోయిన అక్షరాల పదాలూ, సమాసాల్లో, శ్లేషల్లో దాగివుంటుందనుకుంటూ, తెలుగు శాఖలోని తన బంధువైన కావ్య పరిశోధకుడి సహాయంతో రావు కావ్యంతో కుస్తీ పట్టసాగాడు. ఇచ్చిన పనిని రాక్షసంగా చేయడమే గఫూర్ తత్త్వం. తెలుగు శాఖలోని ఒక గ్రామనామ పరిశోధకునితో కూర్చున్నాడు. గ్రామ నామ పట్టికలనూ, స్థల నామాలన్నీ వుండే సర్వే మ్యాపులను, కైఫియ్యతులను తిరగవేశాడు. స్థానికంగా వున్న స్టేట్ ఆర్కీవ్స్ శాఖలోని రికార్డులను గాలించాడు. తుమ్ములొచ్చాయి. ఫలితం దక్కలేదు. దిక్కుతోచలేదు.

ఒకరోజు రాత్రి తన రూమ్మేటు ఎందు మాంసం మీద చర్చిస్తున్నాడు. "ఎప్పుడైనా కణితి మాంసం తిన్నావా గఫూర్ సోదరా?" అని అడిగాడు. గఫూర్ "లేద"న్నాడు. "ఈసారి సెలవుల్లో మా ఊరికి తోడకపోయి రుచి చూపిస్తాలే" అన్నాడు రూమ్మేటు. "ఎక్కడ దొరుకుతాయ" న్నాడు గఫూర్. "మా వనిపెంటకు దగ్గర అడవిలో. ఆ అడవిలో చీకటి దుర్గం అని ఒక పాత కాలం కోట వుంది. ఆ కోటకు పరువు దూరంలో ఒక కోన వుంది. ఆ కోనలో నీళ్ళు తాగడానికి కణుతు లొస్తాయంట. ఇప్పుడు బాగా తగ్గిపోయి నాయనుకో..." రూమ్మేటు పారవశ్యంతో చెప్తకపోతూనే వున్నాడు. చీకటి దుర్గం అనే మాట ఒక్కటే గఫూర్ మెదడులో నిలిచి రాద్ధాంతం చేసింది.

"ఏమన్నావ్! చీకటి దుర్గం అనే కోటా? ఏ జిల్లాలో?"

కణితి మాంసం కలతో ముడిపడిన తన కథాక్రమానికి అడ్డు తగిలినందుకు రూమ్మేటు గఫూర్ మీద ఖయ్‌మని లేచాడు:

"ఏం? వనిపెంట! కడప జిల్లాలోది అని తెల్దా? పైగా హిస్టరీ స్టూడెంటువి సోదరా!" "బాబ్బాబు! ఆ చీకటి దుర్గం సంగతి చెప్త. దాన్ని చీకటి కోట అంటారా? అనరా? నీకు న్యూ డీలక్స్‌లో బాంబే పరోటాలు తిన్నన్ని ఇప్పిస్తా. వివరాలు చెప్త"

బాంబే పరోటాల మాట వింటూనే, రూమ్మేటు శాంతించాడు.

"నాకు మీ హిస్టరీ వాళ్ళడిగే సోదెలన్నీ తెలియవు సోదరా. చీకటి కోట అంటారని మాత్రం చిన్నప్పుడు మా వాల్మీకి చెప్తే విన్నది జ్ఞాపకం"

"వాల్మీ కెవరు?"

"మా ఊరి గొడ్లను కొండకు తోలకపోయే ముసలాయన. నోటి నిండా కథలే"

"ఇప్పుడున్నాడా?"

"బ్రహ్మాండంగా. ఎనభై దాటినా మొరార్జీకంటే బాగున్నాడు," పూర్తిచేయని తన జోకుకు తనే పడిపడి నవ్వసాగాడు.

ఆరోగ్యంతోబాటు-
ఆదాయం- ఇస్తోంది
లైఫ్‌కార్డ్
దేశంలోనే మొట్టమొదటిసారిగా
సెవెన్‌హిల్స్ హాస్పిటల్
ఇన్వెస్ట్‌మెంట్స్
మరియు
ది న్యూఇండియా
ఎస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
సంయుక్తంగా అందిస్తున్న వినూత్న పథకం

లైఫ్ కార్డ్

★ సెవెన్‌హిల్స్ హాస్పిటల్ ఇన్వెస్ట్‌మెంట్సులో రూ.5,000/-లు డిపాజిట్ చేసిన వ్యక్తికి ఒక సంవత్సరాంతమునకు 13% వడ్డీతో తిరిగి లభించు మొత్తం రూ.5,650/-లు.
★ వడ్డీగాక లభించు అదనపు ప్రయోజనములు:- సెవెన్‌హిల్స్ హాస్పిటల్‌లో ఆ సంవత్సర డిపాజిట్ కాలంలో రూ.500/-లు విలువగల ఔట్‌పేషెంటు వైద్యపరీక్షలు ఉచితం. ఆపైన రూ.10,000/-ల వరకు గల వైద్యపరీక్షల ఖర్చుపై 50% తగ్గింపు.
★ సెవెన్‌హిల్స్ హాస్పిటల్‌లో ఇన్‌పేషెంటుగా చేరినప్పుడు రూము అద్దె, డాక్టర్ల ఫీజులు, పరీక్షలు, ఆపరేషన్లు, మందులు ఆహారం మొ॥ వాటిపై ఆ సంవత్సర డిపాజిట్ కాలంలో అయ్యే ఖర్చులో రూ.10,500/-ల వరకూ డబ్బు చెల్లించకుండానే వైద్యం చేయించుకొనవచ్చును. (మెడిక్లయిమ్ ఇన్సూరెన్స్ స్కీముకు లోబడి)
● డిపాజిట్‌దారునకు ఆ సంవత్సరమునకు రూ.50,000/-లు విలువగల పర్సనల్ ఏక్సిడెంట్ ఇన్సూరెన్సు పాలసీ సౌకర్యం.
★ డిపాజిట్ సొమ్ము సెవెన్‌హిల్స్ హాస్పిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్, విశాఖపట్నం పేరున డిమాండ్ డ్రాఫ్టు ద్వారా మాత్రమే స్వీకరించబడును.
వివరములకై సంప్రదించండి:-

సెవెన్‌హిల్స్
హాస్పిటల్
ఇన్వెస్ట్‌మెంట్స్
రాక్‌డేల్ లే అవుట్,
విశాఖపట్నం-530 021.
ఫోన్లు: 63081/82/83/84/85
లేదా
ది న్యూఇండియా
ఎస్యూరెన్స్ కంపెనీ
లిమిటెడ్
డివిజనల్ ఆఫీసు,
గాజువాక, విశాఖపట్నం-26,
ఫోను: 57781/82

Frontline

గఫూర్ మనసు వేగంగా పనిచేయటం మొదలు పెట్టింది. ప్రొఫెసరు రాయడి పరిశోధనకు తన రూమ్మేటు ద్వారా గఫూర్‌కు ఒక కీలకం దొరికింది. పరిశోధనలో యాదృచ్ఛికాల ప్రమేయం తక్కువ కాదు. చెట్టుమంచి ఆపిల్ పండు ఆ సందర్భంలోనే పడి వుండకపోతే, న్యూటన్ భూమ్యాకర్షణ సిద్ధాంతం లోకానికి తెలిసి వుండేది కాదు.

తన రూమ్మేటు సవ్యాపకముండే, గఫూర్ ప్రొఫెసరు రాయుడింటికి దాదాపు పరుగులు తీశాడు. విషయం విని రాయుడు ఉబ్బిపోయాడు. ఆలోచించి "మీ రూమ్మేటును కూడా తీసుకొని రాకపొయ్యావా? రిసర్చిలో ఆలోచన సరే. ముందు పని ముఖ్యం" అని ముచ్చటగా మూడు మాటలన్నాడు. అనుభవ జ్ఞానం ఊరికే పోదంటారు.

"ముందు మీకే సంగతి చెబుదామని వచ్చా సార్" అన్నాడు గఫూర్ క్షమించమన్నట్టు.

గఫూర్‌లో తనమీద భక్తి వుందనుకొని, రాయుడు ప్రసన్నుడయ్యాడు. కాఫీ తెప్పించి, ముందు కార్యక్రమాన్ని గఫూర్‌తో రాయుడు చర్చించాడు. కార్యక్రమం ప్రకారం రాయుడు గఫూర్, గఫూర్ రూమ్మేటు వనిపెంటకు వెడతారు. రాయుడు కడపలో తన 'బాజం ఫ్రెండు పి.టి.ఓ.'ను కడపలో గెస్ట్ హవుస్ ఏర్పాట్లను చూడమని రాస్తాడు. ఒక పూట ఆ కోటను చూసి, రాయుడు కడపకు తిరిగివచ్చేస్తాడు. గఫూర్ వనిపెంటలోనే వుండి దొరికినమౌఖిక చరిత్రను టేపుల్లో రికార్డు చేసుకుని కడపలో రాయణ్ణి కలవాలి. రెండు వారాల్లోగా పరిశోధనా పత్రం సిద్ధం కావాలి. ఆ పై నెలలో కురుక్షేత్రంలో జరిగే కాంగ్రెసులో ఆ పత్రం దుమారం రేకెత్తించాలి. అంతవరకు మొదటి దశ. తర్వాతి దశల్ని గఫూర్‌తో రాయుడు చర్చించలేదు. ఇప్పుడు అవసరం అంతవరకే.

ఏర్పాట్లు ఏ పద్ధతుల్లో జరిగాయో రాయడికి మాత్రమే తెలుసు. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. వాను స్థానంలో ఇంజనీరింగు డిపార్ట్‌మెంట్ జీపు వచ్చి వాలింది. చీకటి కోట చరిత్ర ఆవిష్కరణకు బృందం బయలుదేరింది. ప్రయాణంలో ఎవళ్ళ ఉత్సాహం వాళ్ళది. రాయడిలో వంశావేశం. గఫూర్‌లో చరిత్రపట్ల తన అభిప్రాయాలు ఈ క్షేత్రపర్యటనలో ఒక దారికి రావచ్చుననే ఆశయం. తన ఊళ్ళో చేసే మర్యాదలు చూసి, పాలిటిక్స్ ప్రొఫెసరుకు చెప్పి ముందు ముందు రాయుడు తనకు సాయం చేయక పోడనే ఆశాలేశంలో గఫూర్ రూమ్మేటు.

ఉదయ 11 గంటల ప్రాంతంలో జీపు వనిపెంట ఫారెస్ట్ గెస్ట్ హవుస్ చేరుకుంది. ఒక గంటలోగా గఫూర్ రూమ్మేటు, వాల్మీకిని రాయడి ముందు హాజరు పరచి, భోజనం ఏర్పాట్లు చేయటానికి ఊళ్ళోకి వెళ్ళాడు.

వాల్మీకి వయసెంతో చెప్పటం కష్టం. ఆరడుగులు పైన ఎత్తు. గోధుమరంగు ఛాయ. శ్రమకు దృష్టాంతమైన కాయ శరీరం. ఎముక బలమున్న మనిషి. పెద్ద రొమ్ము. సన్నటి నడుం. కట్టుకున్న మాసిన కోరాసైను పంచె మీద కప్పిస్తున్న వెన్నును తాకే పలచటి కదువు. భుజం మీద చిరుగుల కావిరంగు ఖద్దరు తువ్వాలు. ముడతలున్నా, తగ్గని ముఖవర్ఛస్సు. తల మీద మంచి గడ్డంతో కలుస్తున్న తెల్లటి ఒత్తయిన జుట్టు. నవ్వినప్పుడు కనిపించే గట్టి పండ్ల వరస. రామాయణం రాసిన వాల్మీకి ఇంతకన్నా వేరు విధంగా వుంటాడా అనిపించేటంతటి సాధు లక్షణాలు మనిషిలో.

వాల్మీకిని చూస్తూనే గఫూర్‌కు గౌరవం ఏర్పడింది. రాయడికి తెలియని జంకు ఏర్పడింది. గఫూర్ వాల్మీకికి తాము వచ్చిన పని చెప్పాడు. ఇతరుల ఉల్లాసం కోసం, తన తృప్తికోసం కథలు చెప్పే జానపద కళాకారుడిలాగా వాల్మీకి ముందుగా ఒక చిరునవ్వు నవ్వి రాయడి వైపు తిరిగి అన్నాడు.

"ఎండాకాలం ఇంకా ముదరలేదు సారూ. పోదాం. ఇక్కడికి ఒక ఆమడుంటుంది. రోడ్డు లేదనుకో. బండ్ల బాట మీద పోవాల."

"సాయంత్రం ఐదు గంటల్లోగా తిరిగి రావచ్చుననుకుంటా సార్" అన్నాడు గఫూర్ రాయడి సమ్మతం కోసం.

"సరే వెళ్దాం" అన్నాడు రాయడు.

అప్పుడే గఫూర్ రూమ్మేటు క్యారియర్లలో భోజనం తెచ్చాడు. ఒక అరకోడి పైగా తిని రాయడు భుక్తాయాసంలో పడ్డాడు. పరిశోధనలో రాయడిలాంటి వాడికైనా చిన్న చిన్న కష్టాలు తప్పవు. మిగతా అందరి భోజనాలయ్యాక మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో జీపు బయలుదేరింది. దొంగ అడవిక్కట్టెల గతుకుల బండ్ల బాటలో కంప గుట్టలు చుట్టి చుట్టి, వాల్మీకి చెప్పిన 'ఆమడ' కూడా దాటి జీపు ముసలెద్దుల బండిలాగా ముందుకు సాగింది.

ఈ అడవి రాజ్యం ఏమిటని రాయడు ఆలోచనలో పడ్డాడు. చరిత్ర ఒక అరణ్య దుర్గంగా గఫూర్‌కు మనసులో కనిపించసాగింది. కణతులు కనిపిస్తే బాగుండుననుకున్నాడు గఫూర్ రూమ్మేటు. ఈ రాళ్ళ గుట్టల్లో జీవుతోలే కష్టం చూసి పదోక్లాసు ఫెయిలయి ఇంట్లో గుండెల మీదున్న తన తమ్ముడికి ఏదైనా అటెండరుద్యోగం రాయడిప్పించవచ్చు

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్

అవే ఆలోచనల్తో జీపు డ్రైవర్ చాలా జాగ్రత్తగా జీపును డ్రైవ్ చేస్తున్నాడు. తన వయసులో వున్నప్పుడు తాను కలయ తిరిగిన దట్టమైన అడవి వాల్మీకి మనసులో మెదిలింది. కోటలో మూడు తరాలకు ముందు సంబంధమున్న పూర్వీకులు, వాల్మీకికి గుర్తుకొచ్చారు. జీపు మరొక గుట్టను దాటింది. దూరాన మసక మసకగా ఒక కోట కన్పించింది. రాయడిలో వారసత్వపు రక్తావేశం హెచ్చింది. జీపు కోట దరిదావులకు చేరింది. ఆ కోట వీరాధి వీరులై రాజ్యాలేలిన తమ పూర్వీకులదే అనే ఉద్వేగంతో కూడిన తన్మయత్వం రాయడికి కలిగింది. కోట పక్క రెండు మూడు వందల గజాల దూరంలో జీపు ఆగింది. ఆగిందే తడవుగా రాయడు ఎగిరి దూకినట్లు ముందు సీట్లోంచి జీపు దిగాడు. మిగతా ముగ్గురూ వెనక వైపు నుంచి దిగారు. డ్రైవరు దిగి టైర్లు చూసుకుంటూ నిలబడ్డాడు.

"మనం తూరుపు దిక్కు పోవాల. కోట గవిని వాకిలి ఆ పక్కే," వాల్మీకి తాను ముందు నడిచాడు. వెనక రాయడు, రాయడి వెనక గఫూర్, ఆ వెనక గఫూర్ రూమ్మేటు.

నాలుగు బురుజుల కావిరంగు రాళ్ళ దుర్గం అది. ఒకప్పుడు దట్టమైన అడవి మధ్య వుండి వుం బందనటానికి నిదర్శనంగా కోటకు చుట్టుపట్ల అక్కడక్కడా జువ్వి, మర్రి, నేరేడు, కొండ రేణి, ఎర్రచందనం చెట్లున్నాయి. లెక్కకు మించి గురివింద, బలుసు, బిక్కి, కలేకంప పొదలున్నాయి. దుర్గం దగ్గర దగ్గర నాలుగు నిలువుల ఎత్తుంది. రెండడుగుల పైన పొడవు, అడుగుపైన మందం వున్న బండ రాళ్ళను ఇటుకలు పేర్చినట్లు వరసగా పేర్చి కట్టారు. చుట్టూ లోతైన వంక. ఒకప్పుడు ఏడాది పొడవునా పారి వుంటుందనటానికి సాక్ష్యంగా వంకలోని రాళ్ళమీద తెల్లటి, పసుపు పచ్చటి పాచి చారికలు.

ఆతురతలో పరిశీలిస్తున్న రాయడితో "ఈ సీకటి కోట సిన్నదే. కానీ సింహం దురగం" అని వాల్మీకి అన్నాడు. ఏ చంద్రగిరి గోల్కొండ దుర్గాల్లాగా ఈ దుర్గం పెద్దది కానందుకు రాయడికి ఏమూలో అసంతృప్తి వున్నా, 'సీకటి కోట సింహం దురగం' అనే వాల్మీకి మాటలు సంతృప్తిని కలుగచేశాయి.

అందరూ గవిని వాకిలి వద్దకు చేరుకున్నారు. ఆటుపక్క పెద్ద గచ్చపొద మీదున్న రెండు పిట్టలు మనుషుల బూట్లు, చెప్పులు, మాటల అలికిడికి బెదిరి ఆకాశంలోకి రివ్వున లేచి పోయాయి. రాయడు ఉలిక్కి పడ్డాడు.

"అవి ఏ పిట్టలు తాతా", వాల్మీకిని గఫూర్ కుతూహలంగా అడిగాడు, ఆ పిట్టలు ఎగిరివంత ఎత్తూ చూశాక.

"అవ్వా? అవి కాటుక పిట్టలు. రంగు సూసుంటావు. మీరొచ్చిన యాళాయిసేసం. అసలు ఈ కోట కట్టకం ఆ పిట్టల దరమమే."

కుతూహలం ఆవుకోలేక రాయడు ప్రశ్నించాడు "ఏరకంగా"అని.

"అదా? కోటను సూసొచ్చినాక సెప్తాలే సారూ" వాల్మీకి తాను కథలు చెప్పే పద్ధతిలో అన్నాడు.

రాయడికి ఉత్కంఠ ఆగలేదు.

"ఫరవాలేదు. లోపలికి వెళ్ళేలోగా చెప్పొచ్చు."

"నదుస్తా సెప్పేకాలం పొయినాది సారూ. మొన్న మొన్నటి దాకా రోజుకు రెండామడలు నడిసే వాణ్ణి. వయసు మీద బడింది కద సారూ. ఆయాసం..."

"నీకు ఆయాసమా? ఏం తింటున్నావో కానీ అశోకుడి ఉక్కు స్తంభం వున్నట్లున్నావు. మాకు నడవటమే కష్టంగా వుంది" వాల్మీకిని రాయడు ఉబ్బించాడు. రాయడు అశోకుడి ఉక్కు స్తంభం పోలికకు గఫూర్ రూమ్మేటు పడి పడి నవ్వాడు. గఫూర్‌కు నవ్వురాలేదు. అది రాయడు గమనించలేదు.

"మా కాలం వేరు. మా మనుసులు వేరు," వాల్మీకి గంభీరంగా జవాబు చెప్పాడు.

"లేరవే కదా. ఇంత దూర మొచ్చింది, నీ కోసం, ఈ దుర్గం కథకోసం," అన్నాడు గఫూర్ శిష్యుడి తెలివి తేటలను రాయడు మెచ్చుకోకుండా వుండలేక పోయాడు.

"అబ్బే, ఆ పోతూ పెంటి కాటుక పిట్టలు కలియడం ఆ మారాజు సూసుండక పోతే కోట గట్టా అదురుష్టం పట్టేందేదా," ఆ మాట అని ఆగి "ముందు కోట సూడండి బాగా," అన్నాడు వాల్మీకి.

వాల్మీకి బెల్లింపుకు రాయడికి కోపం వచ్చింది. ఆ 'పోతూపెంటి కాటుక పిట్టలు కలియడం, మారాజు అదురుష్టం' అనే వాల్మీకి మాటలు రాయడి మనసులో సుళ్ళు తిరిగాయి.

తలుపులు లేని రెండు నిలువులు పైగా ఎత్తున్న ముఖ ద్వారం దాటి అందరూ కోటలోకి ప్రవేశించారు. కోటలోని దృశ్యం చూసి రాయడు నీరుగారిపోయాడు.

ఏ ఆకారమూ స్పష్టంగా కన్పించని కూలిన నివాసాల గోడలు. ఏది రాజమందిరమో, ఏది రాణివాసమో, ఏది దర్బారో ఏదీ తెలియని శిథిలావస్థ రాళ్ళూ, మట్టీ, సున్నపు బెచ్చులూ. వాటి మధ్య, వాటి చుట్టు పక్కలా కొండ జిల్లేళ్ళు, నాగజెముళ్ళు, ఒకటో రెండో పుట్టలు, భయం గొలుపుతూ దదుల్లోంచి మొలుచుకొచ్చిన వేప, జువ్వి చెట్లలో పాచి పట్టిన ఒక పెద్ద బావి. బావికి కొంచెం దూరంలో సగం కూలిన ఒక గుడి, గుడి ముందు తొమ్మిది రాతి స్తంభాల మంటపం. గుడిలో ఏ దేవుడూ లేడు. మంటపం ముందు ఏ ధ్వజస్తంభ అవశేషాలూ లేవు.


మంటపం చుట్టు అరుగు మీద కూర్చొని , చెప్పదలచుకున్న కథలోని మరొక అంశాన్ని వాల్మీకి ఎత్తుకున్నాడు.

"కొండ పొట్టేళ్ళను కాడిగట్టి కవిల తోలించే వాళ్ళంట ఆ మారాజులు, నీళ్ళ కోసం" రాయడు అరుగు మీద కూలబడి "ఏ మారాజులు" అని అడగలేదు. ఉత్సాహం సగం చచ్చిపోయింది.

"ఏముందిక్కడ? ఇంత దూరం వస్తే కోట ముందు పురాతత్త్వ శాఖ వాళ్ల స్మారక కట్టడాల పరిరక్షణ నోటీసు కూడా లేదు. కోటలో పూర్వ వైభవం తెలిపే దాఖలాలు లేవు. ఒక్క ఆధారం లేదు. అసలు ఈ దుర్గం తమ వంశీకులది కాదేమో. ఈ ముసలాడు ఏదన్నా చరిత్ర చెప్పి చస్తే మంచిది. ఎట్లాగూ గఫూర్‌టేపు చేస్తాడు. త్వరగా కడప చేరుకోవటం మంచిది. రాత్రి సి.టి.వో. కంపెనీ అయినా ఆనందించవచ్చు.

రాయుడు ఢీలా పడిపోయి, చిరాకును అణచుకునేందుకు సిగరెట్టు ముట్టించాడు.

"తాతా ఆ కాటుక పిట్టల కథా, కొండ పొట్టేళ్ల కపిల కథా ఇప్పుడన్నా చెప్పు. ఈ మిషన్‌లోకి



విజయవంతమైన చికిత్స

## తెల్లమచ్చలు

మా శక్తివంతమైన మరియు త్వరితగతిన ఫలితమునిచ్చెడి ఆయుర్వేద చికిత్స ప్రారంభించిన 36 గంటలలోగా మచ్చల యొక్క రంగు మారటాన్ని మీరే గమనిస్తారు. మరియు త్వరలోనే సహజమైన శరీరపు రంగు లోనికి మారుతుంది. మీరు ఇతర చికిత్సల ద్వారా విసిగిపోయి వున్నట్లైతే ఒక్కసారి మా వైద్యచికిత్స ద్వారా ప్రయత్నించండి, సంతృప్తి చెందండి! రోగులు చికిత్స కొరకు వారి వ్యాధి వివరాలను దయచేసి వ్రాయండి. పరీక్షించే నిమిత్తం ఒక ప్యాకెట్ మందు ఉచితంగా ఇవ్వబడుతుంది.

**GAUTAM CHIKITSALAY(W.W)**
**P.O. Katri Sarai**
**(Gaya) 805 105**

## నెరసిన జుట్టు

వల్లగా మారుతుంది

హెయిర్ డైతో పనిలేదు. మా ఆయుర్వేద చికిత్స ముందుగా జుట్టు నెరవటాన్ని మరియు వెంట్రుకలు రాలి పోవడాన్ని అరికడుతుంది. నెరసిన జుట్టు సహజమైన నలుపు రంగులోకి మారు తుంది. ఈ చికిత్స ద్వారా కోమలమైన మీ వెంట్రుకలు పొడుగ్గా పెరుగుతాయి. మెదడును చల్లగా వుంచుతుంది. కంటి బలహీనతలను అరికట్టడంలో ఎంతో ఉపయుక్తమైనది. ఒక కోర్సు ధర రూ. 80/- పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

**GAUTAM CHIKITSALAY (O.J)**
**P.O. Katri Sarai**
**(Gaya) 805 105**


ఎక్కిస్తా." అంటూ గఫూర్ టేపు రికార్డర్‌ను వాల్మీకి దగ్గరగా పెట్టి , తాను కొంచెం పక్కగా కూర్చున్నాడు.

వాల్మీకి టేపు రికార్డరు వైపు నిర్వికారంగా చూసి నవ్వి అన్నాడు.

'సెప్తా. కతలు ఎవురడిగినా సెప్తానే ఉండా సింగరి నాకు సమచ్చరం మంచి... ఎన్నేండ్ల నాటి మాటో నాకు తెలవదు సార్లూ. మా ముదెబ్బ అబ్బ, మా ముదెబ్బకు సెప్పినాడంట. మా ముదెబ్బ మా అబ్బకు సెప్పినాడు. మా అబ్బ నాకు సెప్పింది సెప్తా. అ, అ'

"సిరిపతి మా రాజని...", చిన్న దగ్గు తెర వస్తే అణచుకోటానికి వాల్మీకి ఆగాడు. పేరు చెవి సోకగానే రాయుడు వాల్మీకి వైపు తిరిగి చెవులప్పగించాడు.

"ఏం సెప్పినా, ఆ సిరిపతి మా రాజు ఒక సారి మంది మార్బలంతో యాట కుక్కల్తో, ఈటెల్తో, బాణాల్తో యాటకు వచ్చినాడంట. సరిగ్గా యిప్పుడు ఈ కోట వుండాదే, ఈడ, ఈ బయల్లో సోతు కాటుక పిట్ట పెంటి మీదుండడం సిరిపతి మారాజు కండ్ల బడిందంట. ఆయన సానాశాత్రాలు సదువుకున్నోడంట. కాటుక పిట్టలు కలిసే సోట పట్నం గడితే, అంతా బంగారేనంట. దన లచ్చిమి తిరగమన్న సోట తిరగతాదంట. సిరిపతి మారాజు అయ్యగార్లతో మూర్తం పెట్టించి కట్టించిన దురగమిది"

"ఎన్నాళ్ల కిందట?" గఫూర్ ప్రశ్నించాడు.

"పది పంతో ఐదు తరాల కిందట మాట అని మా అబ్బే అనేవాడు"

ఇంకెవళ్ళన్నా ప్రశ్న వేస్తారమో అని వాల్మీకి కొన్ని క్షణాలు ఆగి, రాయడి వైపు చూశారు. కథను కొనసాగించాడు.

"అబ్బబ్బ! ఎంత వైబోగంగా ఎలిగారంటలే, ఎలిగినన్నార్లూ ఆ మా రాజులు. భూమి లోపల సాతర్లలో ఇంకా సానా దనరాసులున్నాయనేవాళ్లు. అదో ఆ మూల ఉత్తరం దిక్కు ఒక సొరంగం ఉందంట. ఆ సొరంగం ఒక గవికి పోతుందంట. ఆ గవిలో సానా సానా దనరాసులున్నాయంట. కొంతమంది సన్నాసి నాయాండ్లు మా సిన్నతనంలో బలిగిలీ ఇచ్చి నానా అవస్తలు పడినారు. లచ్చిమి అంత ఎర్రి బాగుల్దా, ఎవునికి బడితే వాని కంట బడదానికి"

"ఆ సొరంగం ఇప్పుడుందా"

రాయడి ప్రశ్న విని వాల్మీకి నింపాదిగా నవ్వి అన్నాడు:

"ఊహు. ఆ ఉత్తరం దిక్కునే ఆ ఒక్క సోటా కోట పడిపోయింది సూడండి సారూ. దానికింద ఊడి పోయింది. సిన్నతనంలో నేను సొరంగం సూసిన గురుతు. ఇప్పట్నైతే ఎంత దూరం తవ్వాలో, ఎందుకొచ్చిన తంటాలు. రాజుల సొమ్ము రాళ్ల పాలు కావలసిందే సారూ"

అప్పుడే కోట లోపలికి వచ్చి మంటపం దగ్గరకు చేరిన డ్రైవరు "సార్. ఆలస్యమైతే చీకటి పడిపోతుంది. హెడ్‌లైట్లు బాగా లేవు. రోడ్డట్లా వుంది. కదుల్దాం సార్" అన్నాడు.

రాయుడికి టైం గుర్తుకొచ్చింది. అప్పుడే సాయంత్రం అయిదు దాటింది. ఆకాశంలో ఏవో పిట్టలు అరుస్తూ వెళుతున్నాయి. రాయుడు లేస్తూనే అందరూ లేచారు. జీపు వైపు నడుస్తూ రాయడనుకున్నాడు.

'ముఖ్యమైన ఒక పట్టు దొరికింది. సందేహం లేదు. వాల్మీకి చెప్పే సిరిపతి, తిరుపతి ఒక్కటే. ముసలాయన్ని గెస్టుహవుసులో కూచోపెట్టి గఫూర్ మిగతా కథ ఎట్లాగూ రాబడతాడు. తను గఫూర్‌కు చెప్పి, కడప వెళ్లిపోవచ్చు.'

తిరుగు ప్రయాణం మొదలైంది. జీపు రొద. ఎవళ్లూ మాట్లాడలేదు.

గెస్టుహవుస్ చేరుతూనే, రాయుడు గఫూర్‌కు సూచనలిచ్చాడు.

"రాత్రి పని పూర్తి చేసి, రేపు ఉదయం పది గంటలకల్లా కడప మునిసిపల్ గెస్టుహవుస్ వద్దకు వచ్చెయ్. తిరుపతికి వెంటనే వెళ్దాం"

గఫూర్ అంగీకారం తెలిపాడు. గఫూర్ రూమ్మేటుకు రాయుడు షేక్‌హాండ్ ఇచ్చి "మెని మెని థాంక్స్" అన్నాడు. ఆ కుర్రాడు పొంగిపోయాడు. వాల్మీకి చేతిలో రాయుడు ఇరవై రూపాయలు నోటు ఉంచబోయాడు.

"నాకెందుకు సారూ. నేనేం బ్రమ్మ విద్దెలు నేరిపిస్తాండానా? గాలికతలు సెప్తా వుండా. ఒంటరి జీవాన్ని. ఏదో సేతనైన కట్టం సేస్తాండా. తిండి జరిగిపోతాంది. పండుకోదానికి సత్రముంది అన్నాడు వాల్మీకి.

బలవంతంగా వాల్మీకి చేతుల్లో వుంచి రాయుడు జీపెక్కి కడపకు వెళ్లిపోయాడు.

గఫూర్‌కు ఇప్పుడు హాయిగా వుంది. రాయుడు తన విద్యార్థులతో స్వేచ్ఛగా మాట్లాడుతూ చర్చలు జరుపుతూ వుండే రకం కాదు. బెట్టు మనిషి; గుంభనం మనిషి

తాను మంచం మీద కూర్చొని, వాల్మీకిని కుర్చీలో దగ్గరగా కూర్చోమని గఫూర్ అడిగాడు. "కిందనే బాగుంది నాయనా" అంటూ వాల్మీకి నేల మీద కుదురుగా కూర్చున్నాడు. గఫూర్ కూడా మంచం దిగి వాల్మీకి పక్కన కూర్చున్నాడు.


కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

"తాతా చీకటి దుర్గం కథ నీకు తెలిసిందంతా చెప్ప" అని అడిగాడు.

"అబ్బో తెలిసిందంతా సెప్పడమా. రెండు రేత్రిళ్లు పడతాది. కత లోపల పిట్టకతలు సాపా వుంటాయి." అన్నాడు వాల్మీకి.

"పోనీ ముందు చీకటి దుర్గం అనే పేరెందు కొచ్చిందో చెప్ప" అంటూ వాల్మీకిని గఫూర్ కథ లోకి లాగాడు. వీటి మీద పెద్దగా ఆసక్తిలేని గఫూర్ రూమ్మేటు "రాత్రి భోజనాలు చెప్తాస్తా" అని ఇంటికి వెళ్లిపోయాడు.

వాల్మీకి కళ్లు మూసుకొని చెప్పసాగాడు.

"సిరిపతి అన్నానే ఆ మారాజు ఇంటి పేరు సీక టోళ్లు. ఆయన అమీల్దారు. ఆయనే మొదట్లో ఈ కోట కట్టించినాడంటారు. దురగం అనే ఇంటి పేరుండే సిరిపతి రాజు బందుగులు సిరి పతి రాజును సంపి కోటను సోదీనం సేసుకున్నా రంట. వాళ్లు సీకటి దురగమోళ్లు అయ్యారంట. అని జనం వాడికె. అంతా ఎట్లా జరిగిందంటే... సీకటి పక్కీర్రెడ్డి అనే మారాజు కొడుకే సిరిప తిమారాజు. మంచోడేనంట. సుట్టుపట్ల పల్లెల మీద ఆ దండూ, ఈ దండూ వచ్చి పడతా వుంటే, అన్ని ఊళ్లల్లో బురుజులుకట్టే ఏర్పాటు సేసి వాడంట. కావిలీ ఏర్పాటు సేసినాడంట. నేను సెప్పిన్లా పాట్టేళ్లతో కవిల తోలించేవాడని. సిరిపతి నాయన ఆ పక్కీర్రెడ్డే ఆ పని సేసింది. సిరిపతిరా జుకు ఒకే ఒక్క ఆడ కూతురుండేదంట. దురగం వాళ్లని వాళ్ల దూరవు బందుగుల పిల్లోనికి పిల్ల నిచ్చినాడంట. 'మామ వయసులోనే వుండాదు. మల్లా మగ పిల్లలు వుట్టినా, పెండ్లి సేసుకున్నా తంటా. సేతిలో నుంచి ఒక కోట పోతాది' అని అల్లుడు ఉపాయం సేసినాడంట.

ఆ అల్లుడు దువ్వూరు పాలెగాడు సాయి బుతో కల్సి మామను జంపి మొనగాడయినాడు. దువ్వూరు పాలెగాడు మైదుకూరు పాలెగాడు మనోడితో కల్సి ఇన్నూరు గుర్రాల మీద వచ్చినా డంట. మామను జంపిన అల్లుణ్ణి – ఆ పేరు... తిరుపాలునాయున్ని సంపినారంట. మైదుకూరు పాలెగాడు మరాటీ వాళ్లతో కల్సి దువ్వూరు పాలె గాని మీదకు అయిదు నూర్ల గుర్రాలతో పోయినా డంట. యుద్ధం సేసి ఈ కోట సోదీనం సేసు కున్నాడు. తిరుపాలనాయుడు దాయాది తిరపతి రాయడని వుండేవాడు. మా ముదెబ్బ తరమను కుంటా. దివిటీ దొంగల్తో ఆ తిరపతి రాయడికి నేస్తం. ఊళ్ల మింద బడి దోసుకోడానికి ఈ కోట లాయికీగా వుందని మైదుకూరి పాలెగాడితో దోస్తీ చేసుకున్నాడంట. 'అడిగినంత పైకం ఇస్తా. కోట నాకిడిసిపెట్టు' అన్నాడంట. పాలెగాడికి పైసాలోనే పరమాత్మ. తిరపతి రాయదు కమాషిలోకి వస్తానే మా పల్లెలకు నానా కట్టాలు వచ్చినాయంట. ఈ రోజు పెట్టేరిపల్లెను కొట్టడం, రేపు తెక్కలోరిపల్లెను కొట్టడం. ఆ మర్నాడు మరొక పల్లె మింద పడి దోసుకోవడం, అడివిలో కొచ్చిన జీవాల మందల్ని మల్లేయడం... నానా అరాసకం. తెల్లోడి రాజ్జె మొచ్చినాక బయపడి ఆ తిరపతిరాయదు సేతికి అందిందంతా తీసుకొని పెండ్లాం పిల్లోళ్లతో దేశా ంతరం పోయినాడంట– ముసలితనంలో, దాత కీరువప్పదు. కోటలో దీపం పెట్లే వాండ్లు లేరు. సీకటి దురగంలో సీకటి పడింది..."

వాల్మీకి శ్వాస తీసుకున్నాడు.

గఫూర్‌కు కథ అగమ్యగోచరంగా వుంది. ఆ పేర్లూ, వాళ్ల సంబంధాలూ ఆశ్చర్యకరంగా వున్నాయి. "ఇంతకూ ఈ దుర్గ మేలిన వాళ్లది ఏ కులం పెద్దయ్యా" అని సంకోచిస్తూ అడిగాడు.

"రాజులకు, పాలెగాండ్లకు కులమేందయ్యా. రాజుల కులం... పాలెగాండ్ల కులం..." వాల్మీకి పకపక నవ్వసాగాడు.

"పక్కీర్రెడ్డన్నావు. సిరిపతి మా రాజన్నావు. తిరు పాలు నాయుడన్నావు. తిరుపతి రాయుడన్నావు. విచిత్రంగా వుంది."

"అదా? నువ్వడిగేది నాకు తెల్సు. పక్కీర్రెడ్డి అని సెప్పినానే వాళ్ల పూర్వీకులు మా వాళ్లే నంట. వాల్మీకులు... బోయోళ్లు. మొదట కట్టుబడోళ్లు. కత్తి సాయము సేసి రెడ్లయినారు. ఆ పక్కీర్రెడ్డి ఏకరి నాయుళ్లతో సమ్మందాలు సేసు కున్నాడు. కత్తికి కత్తి సాయం. రెడ్లతో సేసుకు న్నారు ఆ తరవాత. కమ్మ నాయుళ్లతో కల్సినారు. ఊళ్లల్లో సాయిబులకు పిల్లనిచ్చినోళ్లు కూడా వుండే వాళ్లని మా ముదెబ్బ అంటూ వుండేవా డంట, మా అబ్బతో.

సావా కతల్లే. అయ్యగార్లకు మాన్యాలిస్తే ఈళ్లంతా దరమరాజు కులమో, రాముడి కులమో అని అంటారు. అయినా నీలాంటోడికీ, నాలాం టోడికీ కులముంటుంది కానీ మా రాజులకు కులమేందయ్యా, ఎర్రిగానీ....

వాల్మీకి పరిశీలనకు గఫూర్ దిమ్మతిరిగిపో యాదు. కథలోని తారీఖుల మతలబులు గఫూ ర్‌కు పూర్తిగా అర్థం కాలేదు. "ఫరవాలేదు గట్టిగా విషయమంతా ముందేసుకుని కూర్చుంటే, కొన్ని ముఖ్యమైన ప్రతిపాదనలకురావచ్చు" అని గఫూర్ సంతృప్తి పడ్డాదు. ఈ దుర్గం చుట్టుపాటలేమైనా వున్నాయేమో అనే ఆలోచన గఫూర్‌కు హఠాత్తుగా తట్టింది. వాల్మీకిని అడిగాడు–

"గురుతుకు రావడం లేదయ్యా. ఉందు... ఆ ఆ.. ఆ తిరపతి రాయడి మింద పాట సిన్నప్పడి న్నది అంటా... గ్యాపకం వచ్చినంత అంటా ఊ....

అయ్యారే సీకటి దురగం తిరుపతి రాయా
నీ ముండామొయ్యా బలే గొప్పోడివయ్యా
పొట్టి నవాబును బుట్టలో వేసీ
మరాటి దండుకు మంత్రం వేసీ
పాలెగాడికీ పాడెను గట్టే
తెల్లోడికీ కాళ్లు పిసికీ
దివిటీ దొంగల రాజ్జెం సేస్తివి
సుంకమేస్తివి, రంకెవేస్తివి
అది ఇది సొల్లని
దొంగ దాపస ర్లనే దగ్గర సేర్చీ
దొంగ సొత్తులకు దొరవైపోతివి
దొంగగాడ్లే బళ్ల మేలని పిపిస్తివి
అయ్యారే తిరపతి రాయా...

ఉ. ఇంకేదో ఉందబ్బా... గురుతుకు ర్యాలా. ఇంకెవరికీ తెల్దు.


సాల్నా" టేపు రికార్డరు ఆపి

"పెద్దయ్యా... నిన్నిప్పటికే చాలా ఇబ్బంది పెట్టా" గఫూర్ క్షమాపణ ధోరణిలో వాల్మీకి చేతులు పట్టుకున్నాడు.

రికార్డరు వైపు చూస్తూ వాల్మీకి అన్నాడు–

"ఏదో బ్రమ పోగొట్టుకోలేక సెప్పడమే గానీ ఈ కతలెందుకయ్యా. ఆర్చేవా? తీర్చేవా?

(మిగతా 58. వ పేజీలో)



(35..వ పేజీ తరువాయి)

గఫూర్ జవాబు చెప్పలేక తికమకపడ్డాడు. బలవంతంగా మరొక ఇరవై వాల్మీకి చేతిలో పెట్టి రెండు చేతులూ పట్టుకుని కళ్ళ కద్దుకున్నాడు గఫూర్. వాల్మీకి చలించిపోయాడు. చీకటిలో వడిచిపోతున్న వాల్మీకిని చూసి నడుస్తున్న చరిత్ర అని గఫూర్ అనుకున్నాడు. వాల్మీకి ఎందుకన్నాడో గానీ, ఈ కథలు ఇప్పటి బతుకుల్ని ఆర్చేవా? తీర్చేవా?– ఈ ఆలోచన రాగానే గఫూర్ మనసులో మథనం మొదలైంది. మథనం ఎప్పటికైనా వ్యర్థం కాదు.

యూనివర్సిటీ తిరిగివచ్చాక వారం రాత్రులు గఫూర్ దాదాపు నిద్రకు వెలి అయ్యాడు. పరిశోధన పత్రం పూర్తి అయింది. నిత్య విస్మృత

చరిత్ర: చీకటి దుర్గ దృష్టాంతం (ఎన్‌ఎవర్ ఫర్గాటన్ హిస్టరీ: ది కేస్ ఆఫ్ డార్క్ ఫోర్ట్) అని పేరు పెట్టి మురిసిపోయాడు. వ్యాసకర్తలుగా పైన రాయుడి పేరు.

కింద తన పేరూ వుంచాడు. టైపు చేసిన వ్యాసాన్ని రాయడి కిచ్చాడు. పేరు చూసే రాయుడు ముగ్ధుడయ్యాడు.

'ఈ దెబ్బతో భారత స్థానిక చరిత్ర కాంగ్రెస్‌కు తాను ఈసారేమిటి శాశ్వతంగా అధ్యక్షుడవుతాడు, అవుతూ పోతాడు..వైస్ ఛాన్సలర్– దాని తాత పోస్టు కూడా దానంతకు అదే వస్తుంది' అనుకున్నాడు.

"నింపాదిగా చదివి ఏవైనా మార్పు చేయవలసి వస్తే చెబుతాను.. ఆ.. ఒకమారు టేపూ, మిగతా నోట్సూ మొత్తం తెచ్చి ఇవ్వు. అన్నట్లు కురుక్షేత్ర కాంగ్రెస్‌కు నువ్వు వస్తున్నావు నాతో కలసి...

రాయుడి ప్రోత్సాహానికి గఫూర్ పరిశోధకాత్మ సంతోషించింది. తన దగ్గరేమీ దాచుకోకుండా టేపునూ, నోట్సునూ గఫూర్ ప్రొఫెసరు రాయుడికి ఒలిచి ఇచ్చాడు.

'ఒక మంచి అవకాశం ఇచ్చాడు, ఇస్తున్నాడు. తనకు డిపార్ట్‌మెంట్‌లో లెక్చరరు ఉద్యోగం వచ్చే సూచనలే ఇవన్నీ' అనుకున్నాడు గఫూర్.

రాయుడు రావును పిలిపించుకున్నాడు. అడిగాడు:

"చూడు రావ్. నేనిచ్చిన కావ్యంలోని చరిత్ర నోట్సు ఎందాకా వచ్చింది?

గఫూర్ రాసిన ఈ పేపరు చూడు. నీకంటే నయం. తొందరగా పూర్తిచేశాడు. సరేలే ముందుగా టేపు విను. ఆ తర్వాత నోట్సు చదువు. తర్వాతనే పేపరు చదువు మనసుపెట్టి. నీ కామెంట్స్ నాకు అర్జెంటుగా కావాలి"

"రెండు రోజుల్లో మొత్తం కామెంట్స్ నోట్సు రూపంలో మీ టేబులు మీద సిద్ధం చేసి వుంచుతానండీ", రావు అలవాటు చేసుకున్న అతి వినయంతో నడుం దాకా వంగి, ఇచ్చినవి తీసుకుని మళ్లీ వంగి నమస్కరించి బయటపడ్డాడు.

రాబోయే లెక్చరరు ఖాళీకి బలమైన ప్రత్యర్థిగా వున్న గఫూర్ మీద రావుకు మంట వుంది. మంచి అవకాశం దొరికింది అని సంతోషించాడు.

టేపు విన్నాడు. నోట్సు చూశాడు. వ్యాసం ఒకటి రెండు సార్లు చదివాడు. చీకటి కోట రామ కల్యాణం అవతారిక మీద సోదరుడి సహాయంతో తీసుకున్న వివరాలను టేపులోని మౌఖిక చరిత్రతోనూ, గఫూర్ పత్రంతోనూ తైపారు వేసి అనుకున్నాడు.

'అమ్మ! గఫూరూ. బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. ప్రొఫెసరుగారి కిష్టమైన వాళ్ళ వంశ చరిత్రను కూడా నీ రంగుటద్దాల్తో చూడ్డం మానలేదన్నమాట. ఎంత ప్రమాదకరమైన ప్రతిపాదనలు చేశావు? పరిపాలకుల వంశవృక్షాల పరిశీలిస్తే, వాళ్లు ఒకే కులంలో క్రమానుగతంగా కొనసాగలేదని అంటావా? పరిపాలనాధికారం పోయే ముందున్న కులమే తర్వాత కాలం స్థిరపడిందని రాస్తావా? మతం కూడా అంతేనంటావా? స్థానిక తిరుగుబాట్లలో పాల్గొన్నవాళ్ళకు సొంత లాభం తప్ప ఏ మానవ బంధాలూ లేవని తెగించి రాస్తావా? ప్రజల నోళ్ళు నొక్కగలిగిన ఖడ్గాల చరిత్రే రాజ్యాల చరిత్ర అని అంటావా? పాలెగాండ్ల చరిత్రే సూక్ష్మరూపంలోని భారతదేశ రాజవంశాల చరిత్ర అని తుక్కు సిద్ధాంతం చెబుతావా? ఉండు నీ పని..."

చీకటికోట రామ కల్యాణంలో అవతారికలో పురుగులు తిన్న అక్షరాలన్నీ రావు చేతిలో కొత్త రూపం దిద్దుకున్నాయి.

చీకటి దుర్గం పరిపాలకులు వీరశూర దానధర్మ దయాగుణ సంపన్నులుగా, అన్యదేశ రాజన్య పాలనాంధకారాలను పారదోలిన తేజో మండల మూర్తులుగా రావు చరిత్రలో మారువేషాలు వేసుకున్నారు. కాటుక పిట్టల కథ ఆ రాజుల గృహ ధర్మానికి పవిత్ర స్త్రీ పురుష బంధ సంకేతమైంది.

బానిసత్వపు భాషకు అలంకారా లెక్కువ.

రాయుడి ఇంటికి వెళ్లి ఆయన మన స్థితి కనిపెట్టి ముందు తాను వేసిన వంశవృక్షాన్ని ఇచ్చాడు. రాయుడి కళ్ళు పత్తికాయలయ్యాయి. అప్పుడు తాను రాసిన వ్యాసాన్ని ఇచ్చాడు. ఆ తర్వాత గఫూర్ వ్యాసంలోని అభిప్రాయాల మీద రావు చెప్పవలసిందంతా చెప్పాడు. రగిలించవలసిన చోటల్లా రగిలించి ఆనందంతో సెలవు తీసుకున్నాడు.

రాయుడు అన్నిటిని ఓర్పుగా చదివాడు. టేపును మొదటిసారిగా విన్నాడు. మామూలుగా తన పేరు మీద వెళ్ళే వాటిని రాయుడు సాధారణంగా చదవడు.

రాయుడికి ఆ రాత్రి నిద్ర కరువైంది. తన వంశ వృక్షం మీద గఫూర్ ఖడ్గమెత్తినట్టు కలగన్నాడు. ఆ కలలో గఫూర్ రూపంలోని కాటుక పిట్ట తీతువుగా దర్శనమిచ్చి గీపెట్టింది.

ఉదయాన్నే గఫూరును రాయుడు పిలిపించుకున్నాడు. ఆపాటికే సిద్ధంచేసిన ప్రాజెక్టు నుంచి రిలీవింగ్ ఆర్డరును అందజేశాడు.

ఆర్డరు చదువుకున్న గఫూర్ అప్రతిభుడయ్యాడు. రాయుడు శాంత గంభీరంగా గఫూర్‌కు సందేశమిచ్చాడు.

"చరిత్ర రాసేప్పుడు నీ ఉద్రేకాలూ, పైత్యాలూ కాదుకావలసింది. కావలసింది చరిత్రను బిల్డ్ చేసిన వాళ్ళ మీద గౌరవం, భక్తి, సింపతీ.

రావును చూసి బుద్ధి తెచ్చుకో. మరో చోటైనా బాగుపడతావు"

గఫూరుకు విషయం అర్థమైంది.

గఫూర్ తన ఆవేశాన్ని కక్కుదామనుకున్నాడు.

రాయుడు ఆయంపాటులో కొట్టిన దొంగదెబ్బకు గఫూర్ గొంతు పెగల్లేదు. ఊళ్లో మిషను కుట్టి తనను చదివించిన తండ్రి చేతుల కష్టం జ్ఞాపకానికి వచ్చింది. కుటుంబంలోని అయిదు నోళ్ళు కళ్ళకు కన్పించాయి. కళ్లల్లో నీళ్లు సుళ్లు తిరిగాయి. పెదాలు గట్టిగా బిగపట్టి ఆవేశాన్ని, దుఃఖాన్ని, బాధనూ దిగమింగుకున్నాడు. మంటను నిగ్రహించుకున్నాడు.

'మీరనుకునే చరిత్ర నిర్మాతలంతా మీలాంటి వాళ్లే. సానుభూతితో చూడాలా? చూస్తే గంగిరెద్దులం కావాలి. గౌరవించాలా? ఆ పనికి ఆత్మల్ని అమ్ముకోవాలి. భక్తి చూపాలా? సాకుడు కుక్కలం కావాలి'

రాయుడివైపు గఫూర్ ఒకే ఒక చూపు చూశాడు. విషసర్పమును చూసినట్లు భయంగా, పేడ పురుగును చూసినట్లు పరమ రోతగా చూసి తడబడకుండా 'థాంక్స్' అని బయటకునడిచాడు.

ఏదో జరుగుతుందనుకుంటే ఏదీ జరగలేదు. గఫూర్ కాళ్ళా వేళ్లా పడలేదు. రాయుడికి పిచ్చి కోపం వచ్చింది. పైగా పుండు మీద కారం చల్లినట్టు ఆ చూపు, ఆ థాంక్స్! ఎవర్నీ లోనికి రానివ్వద్దని రాయుడు అటెండరును అరచి గది తలుపులు బిగించుకున్నాడు. పిచ్చి పట్టినట్లు గఫూర్ రాసిన వ్యాసాన్ని ఆ వ్యాసానికి ఆధారమైన నోట్సునూ, టేపునూ ముక్కలు ముక్కలు చేశాడు. ఆ ముక్కల వంక చూస్తోంటే చెమటలు పట్టాయి. వాటి మధ్య గఫూర్ వెళ్లేటప్పుడు చూసిన చూపే కన్పిస్తోంది. ప్రొఫెసరు రాయుడుగా ప్రచారం పొందిన చీకటి దుర్గం తిరపతి రాయుడికి. ◆

రంగయ్య, రాజయ్య నిత్తుగా తాగారు.

'నేను నా దగ్గరున్న పది రూపాయిల్తో చంద్రుణ్ణే, సూర్యుణ్ణే, ఆకాశాన్నీ కూడా కొనేస్తాను' అన్నాడు రంగయ్య.

'అమ్మో ఆశే! నేను చచ్చినా అమ్మను' అన్నాడు రాజయ్య. —గొల్లపూడి శైలజ